# విజయం


ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు :
08

అక్షర సమరానికి నాంది..

గురువారం /జూన్ 22 / 2023

https://vijayamdaily.com



# కాంగ్రెస్ గూటికి పొంగులేటి

## పొంగులేటిని కలిసిన రేవంత్ రెడ్డి, కొమట్ రెడ్డి, చిన్నారెడ్డి

- సుమారు రెండు గంటల పాటు చర్చ
- పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి
- అధికారమే లక్ష్యంగా అడుగులేసేందుకు సై అన్న పొంగులేటి టీమ్
- మొదటి వారంలో పార్టీలో చేరతానన్న పొంగులేటి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ గూటిలో చేరనున్నారు. ఇటీవలే రెండు రోజుల క్రితం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ లతో జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావులు పార్టీలో చేరికపై స్పష్టతనివ్వగా, పార్టీలోకి ఆహ్వానించేందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కొమట్ వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి కొంత మంది నాయకులతో కలిసి హైదరాబాద్ లోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి కలిశారు. శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ కొమట్ రెడ్డి వెంకట్ రెడ్డిలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తన నివాసానికి రాగానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి అప్యాయంగా అలింగనం చేసుకున్నారు. పరస్పర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. తన నివాసానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు పొంగులేటి

వివరాలు 06లో..




# జీవిత సత్యం చెప్పిన మంత్రి పువ్వాడ

- జీవిత పరమార్థం తెలుసుకోవాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గం: మంత్రి పువ్వాడ
- అన్ని కులాలకు మతాలను గౌరవిస్తూ అభివృద్ధి సంక్షేమం అందిస్తుంది తెలంగాణ ప్రభుత్వం
- అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూత.. తద్వారా రాష్ట్రంలో 'గంగా జమునా తెహజీబ్' వర్ధిల్లుతుంది
- దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ.. బట్టలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం, గుడ్ షెఫరడ్ చర్చ్, మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి పువ్వాడ దంపతులు

వివరాలు 02లో..

# కేసిఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకం: మంత్రి

- పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం కేసిఆర్ ఆశయం
- గృహ లక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరం లాంటిది
- సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు 3లక్షల ఆర్థిక సాయం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు
- మొత్తం 4 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది
- మనసున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన మంత్రి పువ్వాడ



వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
పేదల సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రధాన ఆశయమని, గృహ లక్ష్మి పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని, ఆ పథకం సీఎం కేసీఆర్ మానస పుత్రిక అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గృహలక్ష్మి పథకం అందుకు సంబంధించిన గైడ్ లైన్స్ జి.ఓ విడుదల చేసిన సందర్భంగా సీఎం కేసిఆర్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# యోగా సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది

## ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాలో పాల్గొన్న కలెక్టర్

ఖమ్మం, జూన్ 21 (విజయం న్యూస్):
యోగాతో సంపూర్ణంగా ఆరోగ్యంతో జీవించవచ్చని, ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం 9వ ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో ప్రజ్ఞా భారతి సంస్థ సహకారంతో యోగా దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచంలో యోగ అంటే ఇండియా.. ఇండియా అంటే యోగల భావన వచ్చిందన్నారు. యోగ మన వారసత్వ సంపద అని, దీనిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. విదేశాల్లో యోగాకు మంచి గుర్తింపు ఉందని ఆయన తెలిపారు.

వివరాలు 06లో..

# జీవిత సత్యం చెప్పిన మంత్రి

**ఖమ్మం, జూన్ 21(విజయం న్యూస్):** మనిషి తనలోకి తాను పయనించడానికి, జీవిత పరమార్థం తెలుసుకోవడానికి ఆధ్మాత్మికతను మించిన మరో మార్గం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్తంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ నగర్ లోని గుడ్ షెఫడ్ చర్చ్, తుమ్మలగడ్డలోని మజీద్-ఏ-అస్టాబల్ లో ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఆది నుండి అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, లౌకిక స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నదని, 'భిన్నత్వంలో ఏకత్వమే' ఈ దేశానికి బలం అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్, ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో 'గంగా జమునా తెహజీబ్' వర్ధిల్లుతున్నదన్నారు. భిన్న మతాల భక్తి, ఆధ్యాత్మిక రంగాల వైభవానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ, వేదహిత-వేద పాఠశాల సాంప్రదాయ విద్యకు ఆదరణ, గౌరవం కరువవుతున్న నేపథ్యంలో తెలంగాణలోని వేద పాఠశాలలకు ఆలంబనగా రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం అందించే పథకం ద్వారా అందిస్తున్నరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణకు నెలకు రూ. 2,500 చొప్పున 1805 దేవాలయాలకు చెల్లించేవారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 1840 దేవాలయాలకు ఈపథకాన్ని వర్తింపచేయడంతో మే 2023 నాటికి ఈ



పథకం కింద లబ్ది పొందే దేవాలయాల సంఖ్య 3,645 కు చేరిందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 75 లక్షలను మంజూరు చేసిందని, అపర కర్మ భవనం, మధిర పట్టణంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 73 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. దేశమే అబ్బుర పడే యాదాద్రి దేవాలయంను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆలోచనలకు ప్రతిరూపంగా వాస్తు శిల్పులు, స్థపతులు, ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా రాతి దేవాలయ నిర్మాణాన్ని చేశారని, వైష్ణవ సాంప్రదాయానుసారం పాంచరాత్ర ఆగమశాస్త్రోక్తంగా ద్రవిడ వాస్తుశైలికి జీవం పోసిన కాకతీయ, పల్లవ, హొయసాల, చాళుక్య శిల్పకళా నైపుణ్యాల మేళవింపుగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం రూపుదిద్దుకుందన్నారు. జిల్లాలో 2014 లో 115 దేవాలయాల్లో ధూప, దీప నైవేద్య పథకం అమలులో ఉండగా, నేడు 238 దేవాలయాల్లో అమలవుతుందన్నారు. క్రొత్తగా మరో 67 దేవాలయాలకు ఈ పథకం మంజూరు కాగా, అట్టి ఉత్తర్వులు సంబంధిత అర్చకులకు అందజేశారు. స్తంభాద్రి ఆలయ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ని రూ. 10 నుండి 15 కోట్లు మంజూరు కోరినట్లు ఆయన తెలిపారు.

**- అధికారికంగా క్రిస్మస్ పండుగ..**

రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ ను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతీ ఏటా రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని, క్రిస్మస్ విందులు ఏర్పాటు చేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని చర్చిలలో ఒక్కో చర్చికి రూ. 2 లక్షల చొప్పున కేటాయించి క్రిస్మస్ విందులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏడాది పేద క్రైస్తవులకు కొత్త బట్టలను పంపిణీ చేస్తు 2022 క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.85 లక్షల మందికి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్రిస్టియన్ ఆత్మగౌరవ భవనం నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కోకాపేట్‌లో 2 ఎకరాల విస్తీర్ణంలో రూ.10 కోట్లతో క్రిస్టియన్ భవన్ ను తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్నదని, దీంతో పాటు చర్చీలు, గ్రేవ్ యార్డుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నదన్నారు.



చర్చిల నిర్మాణాలకు అనుమతులు సులభతరం, పునరుద్ధరణకు చర్యలు చర్చిల నిర్మాణ అనుమతులను ప్రభుత్వం సులభతరం చేసి, తెలంగాణ ఏర్పాటుకు ముందు చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలుండేవని కానీ తెలంగాణ ఏర్పాటయ్యాక మిగతా ప్రార్థనా స్థలాల నిర్మాణానికి ఇచ్చినట్టే, ప్రభుత్వం స్థానిక సంస్థల అనుమతితోనే చర్చిలను నిర్మించుకునే వెసులుబాటు కల్పించిందన్నారు.

**అధికారికంగా రంజాన్ వేడుకలు..తోఫాలు..**

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రంజాన్ పండుగ నిర్వహణ గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా నిలిచిన తెలంగాణ సంస్కృతి, సామాజిక స్వరూపాన్ని మరింత ద్విగుణీకృతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మొహర్రమ్, పీర్ల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమైపోయిందన్నారు. అనేక దర్గాలకు హిందువులు సైతం వెళ్తారని, దేశంలో మైనారిటీలుగా గుర్తింపు పొందిన ముస్లింలకు భరోసానిస్తూ వారి సాంప్రదాయాలను, విశ్వాసాలను గౌరవిస్తూ రంజాన్ పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. అదే విధంగా 2015 నుండి ప్రతీ ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో దావత్-ఇ-ఇఫ్తార్ కార్యక్రమాన్ని, 2017 నుండి పేద ముస్లింలకు గిఫ్ట్ ప్యాకెట్ల రూపంలో బట్టల పంపిణీ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. షాదీ ముబారక్ పథకం రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం మైనార్టీ ఆడ పిల్లల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించే సదుద్దేశంతో 2014 అక్టోబర్ 2 నుండి షాదీ ముబారక్ అనే ప్రయోజనాత్మకమైన పథకాన్ని ప్రారంభించి, ఈ పథకం కింద షాదీ సమయంలో వధువుకు రూ. 1,00,116 లను ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తున్నదని, గడిచిన 9 ఏళ్ళలో 2,55,518 మంది పెళ్లిళ్లకు 2,130.95 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ముస్లిం అనాథల కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో 39 కోట్లతో అనీస్ ఉల్ ఘుర్ నిర్మిస్తున్నారని, ఆయా పనులు చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ముస్లింల ప్రార్థనా స్థలాలు అయిన మసీదులు, మదర్సాల్లో ఉండే ఇమామ్, మౌజమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 5,000 ల గౌరవ వేతనాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10 వేల మందికి ఈ గౌరవ వేతనాన్ని అందిస్తూ సమాజంలో వారికి గౌరవప్రదమైన హొదాను, గౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. హజ్ యాత్రికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు హజ్ యాత్రికులకు ప్రయాణ ఏర్పాట్లు, యోగక్షేమాలను చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించిందని, మక్కా, మదీనాలకు హజ్ యాత్రను నిర్వహించే నిమిత్తం రాష్ట్ర హజ్ కమిటీకి ప్రభుత్వం రూ.3 కోట్ల గ్రాంటును ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గత 20 రోజులుగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రోజు ఒక విభాగంలో గత 9 సంవత్సరాల్లో సాధించిన విజయాలు, అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తూ, ఇదే ఒరవడిని కొనసాగించి ఇంకా అభివృద్ధి చెందేలా పునరంకితం అయ్యేలా చైతన్యం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రజల మంచి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మైనార్టీ అధికారి మెహమూద్, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, బుర్రి వెంకట్ కుమార్, దండా జ్యోతి రెడ్డి, దాదే అమృతమ్మ సతీష్, మదురి ప్రసాద్, మక్బూల్, ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు (చిన్నా), పాస్టర్ లు రెవ.జాన్ కాంతారావు, రెవ. బి. సత్యపాల్, జోజి, ఖమర్, షౌకత్ అలీ, మెహబూబ్ అలీ, ముఫ్తీ ఖలీక్, తాజ్ఉద్దీన్ ఎండీ గాయాజ్, షంశుద్దీన్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకం: మంత్రి

**మొదటి పేజీ తరువాయి..**

గృహ లక్ష్మి పథకం కేసిఆర్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం లాంటిదన్నారు. కేసిఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకమని పేర్కొన్నారు. సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు 3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు చొప్పున మొత్తం 4లక్షల ఇండ్లు నిర్మాణానికి రూ.7,350 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 4 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. నిత్యం పేదల సంక్షేమం కోసమే ఆలోచించే మనసున్న ముఖ్యమంత్రి కేసిఆర్ కి పేదల పక్షాన మంత్రి తన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో ఎంతో మంది నిరుపేదలకు గూడు కల్పించిన చరిత్ర సీఎం కేసీఆరదని మంత్రి కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం ఒక్క



పైసా లబ్ధిదారుడుకు ఖర్చు లేకుండా నిర్మాణం చేయించడం జరిగిందని తెలిపారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రజలకు, నిరుపేదలు ఎవరైనా ఎక్కడైన ఖాళీ జాగా ఉంటే వారు స్వంత ఇంటిని నిర్మాణం తమకు ఇష్టమైనట్లుగా నిర్మాణం చేసుకోవచ్చాన్నారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి కచ్చితంగా గృహ లక్ష్మి పథకం కిందా ఇంటిని మంజూరు చేస్తామన్నారు. నిరు పేదలందరు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు.


**ఖాళీల వివరాలు :**

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

**విలేకర్లు కావలెను**

www.epaper.vijayamdaily.com

విజయం — అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలి: నామా

- ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన నామా
- ఆలయ మర్యాదలతో నామకు స్వాగతం

**ఖమ్మం, జూన్ 21(విజయం న్యూస్):**



ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని, పాడి పంటలు భాగా పండాలని, ప్రజలందరు సంతోషంగా ఉండే విధంగా దేవదేవుళ్లు చల్లగా ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ఆకాక్షించారు. బుధవారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరుగుతున్న తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూసుమంచి లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలోను, జీళ్ళచెరువు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోను, ఖమ్మంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నామ పాల్గొని, దైవ ఆశీర్వాదం పొందారు. రుద్రాభిషేకం, వేదపారాయణం, మంత్ర పుష్పము తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు ఆలయ మార్యదలతో నామకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ నామ తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతోను, సిరి సంపదలతో తులతూగాలని దైవాలను వేడుకున్నారు. ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని నామ ఆకాక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఆ దైవం అండగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, స్థానిక పార్టీ నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం

## కల్లూరు మండలంలో హత్ సే హత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని

**(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ హామినిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 57వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం కల్లూరు మండలంలో చిన్న కోరుకొండి గ్రామంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టగా సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందిస్తూ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితంగా అందిస్తామని, ఆడబిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. రైతులకు ఒకేసారి రైతు రుణమాఫీ రూ.2 లక్షలు చెల్లిస్తామని, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని హామినిచ్చారు. ఇలా అనేక స్కీమ్ లు ఉన్నాయని, వాటిని ప్రజలందరు పొందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రభుత్వాన్ని అందించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతూ అన్ని వర్గాలకి అండగా ఉండే పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి హామీ ఇస్తే ఖచ్చితంగా అమలుచేసి తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హాలావత్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి చిన్నాల వెంకటేశ్వరావు, వైస్ సర్పంచ్ ఇంటి పుష్పారావు, ఖమ్మంపాటి రామారావు, ఖమ్మంపాటి సత్యనారాయణ, రిటైర్డ్ ఏడీ నరసింహారావు, ఇంటి కృష్ణారావు, రెడ్డి రాజశేఖర్, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పుల్లారావు కాంగ్రెస్ నాయకులు తోట జనార్ధన్, చుక్కా, దామాల విజయరాజు, బొడ్డు కృష్ణ, కళ్ళేపల్లి రమేష్, పోతురాజు నరేంద్ర, జినుగు భాస్కరరావు, సమీర్ ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు పకడ్బంది చర్యలు తీసుకోవాలి



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 21 (విజయం న్యూస్):**

ఇవిఎంల భద్రతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈసిఐఎల్ నుండి జిల్లాకు అదనపు ఇవిఎంలు బుధవారం రాగా, వాటిని గోడౌన్ లో భద్రపరచినట్లు ఆయన అన్నారు. ఇందులో 501 బ్యాలెట్ యూనిట్లు, 369 కంట్రోల్ యూనిట్లు, 163 వివిప్యాట్ లు ఉన్నాయన్నారు. వీటన్నిటిని స్కాన్ చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ లో భద్రపరచినట్లు ఆయన అన్నారు. అనంతరం కలెక్టర్ ఎఫ్ఎల్సి ప్రక్రియ చేపట్టుటకు చేసిన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పరిశీలించారు. భద్రతా పరంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, సిపిఐ పార్టీ ప్రతినిధి జి. లక్ష్మీ నారాయణ, టిడిపి పార్టీ ప్రతినిధి జి. సీతయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, వైఎస్సార్ టీపి పార్టీ ప్రతినిధి ఆర్. గంగరాజు, బీఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, అధికారులు వున్నారు.



# నిత్యజీవనంలో యోగాతో ఆరోగ్యం

## జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు

## అరవింద యోగా కేంద్రంలో అట్టహసంగా యోగా వేడుకలు

**ఖమ్మం, జూన్ 21(విజయం న్యూస్):**

ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉండటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, అటువంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా..నిత్య జీవనంలో యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు అన్నారు. ఉపాధ్యాయులు దండా లక్ష్మణరావు, బండి ఉష, నేతృత్వంలో నెలకొల్పిన "అరవింద ఉచిత యోగ శిక్షణ కేంద్రంలో" అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు పాల్గొని ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక శ్రమ ఎంతో అవసరమని యోగా ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చని అన్నారు. గత 17 సంవత్సరాలుగా ఖమ్మం నగరంలో ఉచితంగా యోగ శిక్షణ ఇవ్వడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు శిక్షణ పొందుతున్న వారికి ప్రోత్సాహకంగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం, అరవింద యోగా ట్రస్ట్ నిర్వహకులు దండా లక్ష్మణరావు, బండి ఉష, ఆత్మజ్యోతి, ఒక్కపుడి శ్రీనివాసరావు, రేణుక, వేముల సీతీష్, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# నీలాద్రి దేవాలయంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

## ఉత్సవాలకు హాజరైన తల్లాడ ఎంపీపీ దొడ్డ

**తల్లాడ జూన్ 21 (విజయం న్యూస్)**

పెనుబల్లి మండలంలో గల నీలాద్రి ఆలయంలో బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు ఆధ్యాత్మికంగా ఆనందంగా ఆయురారోగ్యంగా ఉండాలని ఒక చట్టబద్ధమైన ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు రూపొందించిలి ఈరోజు తెలంగాణ ప్రాంతమంత భక్తి శ్రద్ధలతో అన్ని మందిరాలలో ప్రార్థనలు జరగడం నిజంగా రాష్ట్రానికి ఎంతో శ్రేయస్కరమని ఇది ఒక కేసీఆర్ అద్భుతమైన ఆలోచన సంకల్పమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక చిన్నబ్బాయి, తల్లాడ సొసైటీ చైర్మన్ వీరమోహనరెడ్డి, ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, మరియు మండల స్థాయి నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితమిచ్చింది జయశంకర్: మంత్రి పువ్వాడ

### ఆయనను తెలంగాణ సమాజం మరవబోదు

### ఖమ్మంలో జయశంకర్ విగ్రహానికి నివాళ్లు అర్పించిన మంత్రి పువ్వాడ



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. బుదవారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం దంసలాపురం సర్కిల్ లోని ఆయన విగ్రహానికి మంత్రి పువ్వాడ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాలు సార్ కల అని, సిఎం కెసిఆర్ ఆ కలను నిజం చేసి చూపించారని ప్రశంసించారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రొఫెసర్గా కెసిఆర్కి అప్పుడుగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, రాష్ట్రం ఎందుకు అవసరమో అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని ఏకతాటిపైకి నడిపించిన ఉద్యమకారుడు జయశంకర్ సార్ అని అభివర్ణించారు. నాలుగు దశాబ్దాలు ఉద్యమాన్ని సజీవంగా ఉంచడంలో గొప్ప పాత్ర పోషించారన్నారు. వారి చిరకాల స్వప్నాన్ని నేడు కేసీఆర్ ఆచరణలో చూపారని వారి ఆశయాలను సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాయోర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ గౌతమ్, కార్పొరేటర్లు మెడారపు వేంకటేశ్వర్లు, కమర్తపు మురళి, మందడపు లక్ష్మి మనోహర్, మక్బూల్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు పగడాల నాగరాజ్, షకీన, కణతాల నర్సింహారావు తదితరులు ఉన్నారు.



## ఏన్కూరులో ఘనంగా యోగా దినోత్సవం

**ఏన్కూరు జూన్ 21 (విజయం న్యూస్)**

ఏన్కూరులోని ఆయుర్వేద వైద్యశాల, వెల్ నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది జూన్ 21న యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగ సాధన తప్పనిసరిగా ఉండాలని యోగ మానవ జీవనంలో ఒక భాగం కావాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా పలు యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, బాబురావు, కొవ్వూరి నాగేశ్వరరావు ఆవులు నరసయ్య, ఫార్మసిస్ట్ అరుణ ఎస్ఎన్ఓ శైలజ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలకు మౌలిక వసతుల కల్పన



**బూర్గంపహాడ్, జూలై 21(విజయం న్యూస్)**

ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక,ఫిమేకిన్ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలకు మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. బూర్గంపాడు మండలంలోని టి.జి.ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రోటరీ సంస్థ కార్యదర్శి అయిన డా.విజయ్ కుమార్కి పాఠశాల మౌలిక వసతుల కల్పనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రోటరీ భద్ర వారి ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్ (25), స్కూల్ బెంచెస్ (12), డిజిటల్ క్లాస్ రూమ్ తయారు చేయుటకు అవసరమైన సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ అధ్యక్షులు టి సూర్య భాస్కర రావు పాల్గొని,సహాయదాతలు పీవీ రామారావు,ఐటీసీ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ టీం మరియు ఫిమేకిన్ సంస్థ యూనిటెడ్ రఘులను అభినందించారు. తదుపరి రోటరీ సంస్థ ద్వారా మండలంలోని స్కూళ్లలో చేస్తున్న అభివృద్ధి పనులను గురించి తెలియపరిచారు. విద్యార్థుల కు మౌలిక వసతులు కల్పించడమే రోటరీ ఈ సంవత్సర లక్ష్యమని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా. విజయ్ కుమార్, సాయిరాం,ఎన్ సత్యనారాయణ,సుధాకర్ రెడ్డి, వివిఎన్ ప్రసాద్, కేవీవీ ఎస్ మురళీకృష్ణ,పి సత్యనారాయణ, ఏసోబు, శ్రీకాంత్ రెడ్డి, ఫిమెకిన్ సంస్థ యూనిటెడ్ రఘు, టిఎస్జిఆర్ స్కూల్ ప్రిన్సిపల్, పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే సండ్ర

### ఘన స్వాగతం పలికిన కల్లూరు అంబేద్కర్ నగర్ వాసులు

**(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి కల్లూరు అంబేద్కర్ నగర్ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని, ప్రతి పేదవాడు పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్ని మతాలను గౌరవిస్తూ క్రిస్మస్ పండగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ కానుకలను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ రఘు, జెడ్పిటిసి అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్రావు, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు, ఉబ్బన వెంకటరత్నం, షేక్ ఇమామ్, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, మేకల కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షులు పెడకండి రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఇస్మాయిల్, కొరకొప్పు ప్రసాద్, కమ్లి, భాస్కరరావు, తడితరులున్నారు.



## కూరపాటి కుటుంబాన్ని ఓదార్చిన నామా

### పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ నామ

**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త కూరపాటి వేణు కుటుంబాన్ని పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఇటీవలే ఆయన గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చనిపోగా ఆయనకు కన్నీటి పర్వంతం నడుమ అంత్యక్రియలను నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం దశదిన కర్మ కార్యక్రమం జరుగుతుండగా కూసుమంచి మండల కేంద్రంలోని కూరపాటి వేణు నివాసానికి వచ్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వేణు కుటుంబంతో మాట్లాడి వారిని పరామర్శించి దైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేస్తూ, కూరపాటి వేణు ఆత్మకు శాంతిచేకూరలని భగవంతుడ్ని కోరారు. అలాగే ఖమ్మం స్వర్ణ భారతి లో బుధవారం విశ్రాంత ఉద్యోగి, శ్రేయోభిలాషి ఏటుకూరి వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఇటీవల పాలేరులో మృతి చెందిన రాంబాయమ్మ ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, శ్రీయుతులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, కూరపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రదీప్, కమర్తపు మురళి, ఇంటూరి శేఖర్, మలీదు వెంకన్న, బాణాల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, బత్తుల శ్రీనివాసరావు, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు,

## ఏన్కూర్లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఏన్కూరు జూన్ 21 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ ధర్మారావు, గార్ల ఒడ్డు దేవాలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ భూక్య చందులాల్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యాలాలు నాయక్, భూక్య బాలాజీ, చింతనబోయిన సీతారాములు, బానోత్ శ్రీకాంత్, వీరు నాయక్, గూగులోత్ ప్రసాద్, బాజీ, సత్యనారాయణ, సైదులు,చాంద్ పాషా, వీరభద్రం,పాపారావు, సుధాకర్ శివకృష్ణ హనుమంత రెడ్డి,వినోద్, ఈసనపల్లి నాగేశ్వరరావు దేవదాసు జనార్దన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మద్దతు ధరల చట్టం కోసం పోరాటం

- తెలంగాణలో ఏటా రూ.30వేల కోట్లు పత్తి రైతుకు నష్టం
- ఏపీలో ఒక సీజన్ లో రూ.14వేల కోట్లు వరి రైతుకు లాస్
- 9 పంటలను కిలో కూడా ప్రభుత్వం ఖరీదు చేయలేదు
- పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో మాత్రం క్షీణత
- ఆలిండియా కిసాన్ సభ జనరల్ సెక్రటరీ విజ్జు కృష్ణన్




**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

పంటల మద్దతు ధరల కోసం పోరాటానికి సమాయత్తం కావాలని ఆల్ ఇండియా కిసాన్ సభ జనరల్ సెక్రెటరీ విజ్జు కృష్ణన్ పిలుపునిచ్చారు. మద్దతు ధరలు లేక తెలంగాణలో ఏటా రూ. 30 వేల కోట్లు పత్తి రైతులు నష్టపోతున్నారని, ఆంధ్రప్రదేశ్లో ఒక సీజన్లో వరి రైతులు రూ.14వేల కోట్లు లాస్ అవుతున్నారని తెలిపారు. 9 పంటలను ప్రభుత్వం ఒక కిలో కూడా ఖరీఫ్ చేయట్లేదని పేర్కొన్నారు. పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో ఏమాత్రం పెరుగుదల లేని ఫలితంగానే రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజ్జు కృష్ణన్ మాట్లాడారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రకరకాల హామీలు ఇచ్చిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరలకు ఇస్తామని, పంట రుణాలు, పంటల బీమా అమలు చేస్తామని ప్రకటించిందని వివరించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని ప్రకటించింది అన్నారు. ఆమెను ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 పని దినాలు కల్పిస్తామని బీజేపీ చెప్పిందన్నారు. ఇవేవీ లేకపోవడంతో 9 ఏళ్లలో లక్షకు పైగా రైతుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రెండున్నర లక్షల మంది వలస కార్మికులు బలవన్మరణాల పాలయ్యారని వివరించారు. మొత్తంగా నాలుగు లక్షల మంది రైతులు, కూలీలు ఆత్మహత్యల పాలైనా బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని స్పష్టం చేశారు. పంటల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్న మద్దతు ధరలు మాత్రం పెరగడం లేదని పేర్కొన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో వరికి క్వింటాల్ కు రూ.2,183, పత్తికి రూ.6,620 గా పేర్కొంది అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం వరికి రూ.2,860 మద్దతు ధరగా తెలిపారు. ఏ పంటైనా ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం పెంపుతో మద్దతు ధరలు ఉండాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ దీనికి భిన్నమైన పరిస్థితులు ఉండడంతో ఒక సీజన్లోనే రూ. 14 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్ వరి రైతులు నష్టపోయిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో క్వింటా పత్తి ఉత్పత్తి ఖర్చు రూ.11వేలు కాగా కేంద్రం చెల్లిస్తుంది మాత్రం రూ. 6000 మాత్రమేనని తెలిపారు. ఇలా ప్రతి క్వింటాకు రూ.పదివేల వరకు పత్తి రైతులు నష్టపోతున్నారని, ఒక తెలంగాణలోనే ఏటా పతి రైతులు రూ. 30 వేల కోట్లు నష్టపోతున్నట్లు విజ్జు కృష్ణన్ స్పష్టం చేశారు. అందుకే మద్దతు ధర కోసం ఓ చట్టం ఉండాలి.. ఆ చట్టం కోసం పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. రుణమాఫీ డిమాండ్ పై కేంద్రప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 9 పంటలకు పది శాతం కూడా ఖరీదు లేదని తెలిపారు. విద్యుత్ చట్టంలోనూ మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించారన్నారు. ఒక్క హెక్టారు పంట ఉత్పత్తికి నెలకు రూ . 7000 విద్యుత్ బిల్లు రైతులు చెల్లించాల్సి వస్తుందని వివరించారు. అటవీ పరిరక్షణ చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ మార్పులపై 2020 జరిగిన పోరాటంలో 750 మంది చనిపోయారని చెప్పారు. వీటన్నింటిపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాల్లోని ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చామన్నారు. ఇప్పటికే ఏప్రిల్ 5 6 తేదీల్లో ర్యాలీలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సెప్టెంబర్ నుంచి పాదయాత్ర, జాతాలు, ర్యాలీలు నిర్వహిస్తామని వివరించారు. కార్మికులు, వ్యవసాయ కార్మికుల తో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. సీసీఐ కొనగోళ్లతో పాటు కమర్షియల్ క్రాప్ బోర్డుల ఏర్పాటుకు డిమాండ్ చేశారు. కేరళలో కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరపై క్వింటాకు రూ. 800 బోనస్ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇవేవీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం గో రక్షణ పేరుతో ముస్లిం, క్రిస్టియన్ల పై దాడులు చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఈనెలాఖరు నుంచి ఉద్యమాలు చేపడతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఇంద్ర పంటల బీమా పథకం, పంట రుణాల మాఫీ, 35 నుంచి 40% ఉన్న కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా, పంట నష్టపరిహారం వర్తింపజేయడం కోసం పోరాడుతామని వివరించారు. 11 లక్షల ఎకరాల పోడు రైతులకు, గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు తక్షణమే గొర్రెలను పంపిణి చేయండి: రాయల

### పంపిణి చేయకపోతే ఉద్యమం తప్పదు

**(కూసుమంచి-విజయం న్యూస్)**



యాదవులకు పంపిణీ చేస్తామన్న రెండో విడత గొర్రెలను వెంటనే పంపిణీ చేయా లని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొదటి విడతలో యాదవులకు గొర్రెలు ఇస్తామని చెప్పి గత 4 సంవత్సరాల క్రితం ప్రభుత్వ డిపాజిట్ కట్టించుకొని కొంతమందికి గొర్రె లు పంపిణీ చేసి కొంతమందికి గొర్రెలు ఇవ్వలేదు మొదటి విడతగా గొర్రెలు ఇవ్వని వారికి న్యాయం చేయాలి రెండో విడతగా పాలేరు నియోజకవర్గంలో వందలాది యాదవులు 43500 ప్రభుత్వానికి డిపాజిట్ కట్టినారు సంవత్సర కాలంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వలన డిడి కట్టిన వారు ఆశతో ఎదురు చూస్తున్నారు ప్రభుత్వం మాట దాటవేస్తే వస్తుంది ఇప్పటికైనా డిడి కట్టినా వారికి గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించి కచ్చితంగా యాదవులకు మద్దతుగా పోరాటం చేస్తామని, ప్రభుత్వ మెడలు వంచైనా బాధిత లబ్ధిదారులకు గొర్రెలు వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు.

## తల్లాడలో ఘనంగా ఆధ్యాత్మిక దశాబ్ది ఉత్సవాలు

**తల్లాడ జూన్ 21 (విజయం న్యూస్)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ పట్టణంలో ఉన్న మసీదు, చర్చి, శివాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి వి ఆర్), జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను తెలంగాణ ప్రభుత్వం గౌరవిస్తుందని, అందులో భాగంగా ఆయా వర్గాల పండుగలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగులు, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు వెంకటేశ్వరరావు, మోదుగు ఆశీర్వాదం, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కోడూరు వీర కృష్ణ, మాజీ ఎంపీపీ కాంపల్లి రాము, ముస్లిం మత పెద్దలు మజ్హార్, టైలర్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, వార్డు సభ్యులు రఘు, గుండ్ల నాగయ్య దేగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## బీపీ నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**తల్లాడ జూన్ 21 (విజయం న్యూస్)**

ప్రజ్ఞాభారతి, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మనలోని మానసిక రుగ్మతలను, మానసిక ఒత్తిడిని తగ్గించే అందమైన ప్రక్రియ అని, యోగ కుల మతాలకు అతీతంగా సమస్త లోకానికి ఏకం చేసే ఆయుధమని, యోగ భారతదేశ అతి ప్రాచీన ప్రావీణ్యం నేడు ప్రపంచ దేశాలకు ప్రాముఖ్యమైనదని, అలాంటి విశిష్టమైన భారతీయ వారసత్వ సంపదను నేడు ప్రపంచ దేశాలు అనుసరించే విధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా రూపాంతరం చెంది, ఒకే భూమి ఒకే కుటుంబం అనే మంత్రంతో వసుదైక కుటుంబంగా తీర్చిదిద్దిన ఘనత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీదే కొనియాడారు.

# కాంగ్రెస్ గూటికి 'పొంగులేటి'



(మొదటి పేజీ తరువాయి..)

శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సుమారు రెండుగంటల పాటు చర్చించిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని రేవంత్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించారు. కాగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు పార్టీలో చేరిక, సీట్ల కేటాయింపు తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఏ విధంగా ముందుకు అడుగులు వేయాలనే విషయంపై చర్చించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరరావుపేట నియోజకవర్గ నాయకులు అధినారాయణ, డీసీసీబీమాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వైరా మున్సిపల్ చైర్మన్ జయపాల్, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి తదితరులు రేవంత్ రెడ్డిని కలిశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ చేరిక దాదాపు ఖారారైంది.. జనవరి 1న బీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేక జెండా ఊపిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ తరువాత జెట్ స్పీడ్ లో దూసుకెళ్లారు.. ఏపార్టీలో చేరకుండానే, కొత్త పార్టీ జోలికి పోకుండానే అనూహ్యంగా అభ్యర్థులను ప్రకటించి రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.. ఆత్మీయ సమ్మేళనం పేరుతో అన్ని నియోజకవర్గాల్లో సభలను ఏర్పాటు చేసిన పొంగులేటి పార్టీలో చేరికపై ఊరిస్తూ, నానుస్తూ వచ్చారు.. జాతీయ పార్టీ అంటూ ఒక సారి, అధికారంలోకి వచ్చే పార్టీ అంటూ మరోసారి, కొత్త పార్టీ తప్పదేమో అంటూ ఇంకో సారి ఊరిస్తూ, ఊరిస్తూ వచ్చారు.. దీనికి తోడు ఇదిగో తోక అంటే అదిగో పులి అన్నట్లుగా మీడియాలో, సోషల్ మీడియాలో విస్తృతంగా అతి కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలోకి పొంగులేటి.. ఈ పార్టీలోకి పొంగులేటి అంటూ కథనాలు ప్రచారం కావడంతో ఖమ్మం జిల్లా రాజకీయాలు హాట్ టాఫిక్ గా మారాయి.. ఇక అంతే ఈయన పార్టీలో చేరే అవకాశాలు లేవని అనుకుంటున్న సందర్భంలో ఒక్కసారిగా జూపల్లి క్రిష్ణారావును తెరపైకి తీసుకొచ్చి రాష్ట్ర రాజకీయాల్లోనే ఉత్కంఠ రేపారు. ఇతనే కాదు.. ఇంకా ఉన్నారంటూ అధికార పార్టీకే ముచ్చెమటలు పట్టించే ప్రయత్నం చేశారు. ఫలితంగా రాష్ట్ర రాజకీయాలు పొంగులేటి చుట్టు తిరుగుతున్నాయి.. ఈ క్రమంలో జాతీయ స్థాయిలో పొంగులేటికి క్రేజ్ పెరిగింది.. కేంద్రప్రభుత్వం, కాంగ్రెస్ పెద్దలు సైతం పొంగులేటి పై కన్నేశారు.. బీజేపీ పెద్దలు, కాంగ్రెస్ అగ్రనేతలు పొంగులేటి చేరిక కోసం ప్రయత్నాలు చేశారు.. ఈ క్రమంలో చర్చలు విషయంలో జాప్యం జరిగింది.. ఒకానోక దశలో బీజేపీ వైపు మొగ్గు చూపిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తన వర్గీయులే షాక్ మీద షాక్ లిచ్చారు. బీజేపీ పార్టీ అయితే మనుగడ కష్టమని ప్రజలు సైతం ముక్తకంఠంతో చాటిచెప్పారు. దీంతో పొంగులేటి వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తరువాత బీజేపీ చేరికల కమిటీ రంగంలోకి దిగి, పొంగులేటి నివాసానికి వచ్చి చర్చలు జరిపిన ఫలితం లేకపోయింది.. ఆ నాడే బీజేపీ పెద్దలకు క్లియర్ కట్‌గా తెల్చి చెప్పేశారు.. ప్రజాభిప్రాయాన్నే గౌరవిస్తానని చెప్పడంతో బీజేపీ చేరికల కమిటీ ఉన్నఫలంగా తిరిగి వెళ్లిపోవాల్సి వచ్చింది. దాదాపు కాంగ్రెస్ పార్టీలో చేరిక ఖాయమని అనుకున్న ప్రజలు ఎప్పుడు కాంగ్రెస్ లో చేరుతారా..? అని ఎదురుచూడటం ప్రారంభించారు. ఈ క్రమంలో రోజులు కాస్త నెలలుగా మారిపోయియే తప్ప ఆయన నుంచి ఏలాంటి ప్రకటన రాలేదు. చివరికి ఆరు నెలల సమయం గడిచిపోయినప్పటికి, ఎన్నికలకు ఆరు నెలల సమయమే ఉన్నప్పటికి పొంగులేటి నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ఆయన వర్గీయులు, అభిమానులు కొంత నైరాశ చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది.. కొందరు సూటిగా సుత్తిలేకుండా పొంగులేటికి తెల్చి చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పొంగులేటి తన వర్గీయులతో మరోసారి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని తెలుసుకుని చివరికి ఆయన అభిప్రాయాన్ని మార్చుకుని అభిమానులు, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ వారి కోరిక మేరకు కాంగ్రెస్ గూటికి పయనమైయ్యారు.

## రెండు రోజుల్లో రాహుల్ గాంధీని కలవనున్న పొంగులేటి టీమ్

ఈనెల 22న ఢిల్లీలోని సోనియాగాంధీ నివాసంలో రాహుల్ గాంధీతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బేటికానున్నారు. జూమ్ మీటింగ్ లో కొన్ని విషయాలను మాత్రమే చర్చించడంతో ఈనెల 22న ఢిల్లీకి రావాలని రాహుల్ గాంధీ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లుగా తెలుస్తోంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ పర్యటనను రెండు రోజుల పాటు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. రెండు రోజుల తరువాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు, దామోదర్ రెడ్డి, నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే లతో పాటు పొంగులేటి వర్గీయుల్లో ప్రధాన నాయకులు ఢిల్లీకి వెళ్లనున్నారు. 25న లేదంటే 29న ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది.

## ఖమ్మంలోనే ప్రజల సమక్షంలో చేరతా: పొంగులేటి

- పార్టీ లో చేరికపై 24న ప్రకటిస్తాం
- వచ్చేనెల మొదటి వారంలో జాయినింగ్ ఉంటుంది
- ఆలస్యమవుతున్నందుకు క్షమించండి
- రేవంత్ రెడ్డితో మీట్ అయిన తరువాత విలేఖర్లతో పొంగులేటి

(హైదరాబాద్-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలోనే నా అభిమానులు, నా ఖమ్మం ప్రజలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతానని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తో భేటీ అనంతరం మీడియాతో పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు రేవంత్ రెడ్డి తో భేటీ అనంతరం పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకున్నానని, పార్టీ వివరాలు, చేరికలపై మూడు నాలుగు రోజుల్లో మా నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. ఆలస్యం అవుతున్నందుకు నన్ను క్షమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మా ఇంటికి వచ్చారని, వారికి స్వాగతం పలికారని అన్నారు. మేం బీఆర్ఎస్ నుండి ఎందుకు బయటకి వచ్చామో అనేక వేదికలపై చెప్పానని అన్నారు. తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయని తెలంగాణ బిడ్డలు ఆశించారని, తెలంగాణ ప్రజల కలలు కలలుగానే మిగిలాయని అన్నారు. సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని వాళ్లకు చెప్పామని అన్నారు. ఈనెల 24న లేదా 25న మా నిర్ణయం ప్రకటిస్తామని తెల్చి చెప్పారు. నెక్స్ మంత్ ఫస్ట్ వీక్ లో ఏదో ఒక పార్టీలో జాయినింగ్ ఉంటుందన్నారు. ఢిల్లీలోనో, హైద్రాబాద్ లోనో జాయిన్ అవ్వనని, కచ్చితంగా ఖమ్మం నడిబొడ్డులో పార్టీలో చేరుతానని అన్నారు. నేను పోటీ చేసేందుకు మూడు అసెంబ్లీ స్థానాలను అనుకుంటున్నామని, అందులో ఏదో ఒక నియోజకవర్గం నుండి పోటీచేస్తానని తెలిపారు. కచ్చితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులను, ప్రస్తుతం పనిచేస్తున్న వారందర్ని అసెంబ్లీ గేట్లు తాకనిచ్చేలేదన్నారు. వాళ్లను ఓటియడం కోసం, మా అభ్యర్థులను గెలిపించడం కోసం తనవంతు శక్తి ఉన్నంత వరకు పోరాటం చేస్తానని, ఖమ్మం జిల్లాను క్లీన్ స్వీఫ్ చేసి తీరుతామని అన్నారు. ఎవరు అడ్డోచ్చిన ఖమ్మం మొత్తం అసెంబ్లీ స్థానాలు గెలవడం ఆపేది ఎవరితరం కాదన్నారు. కచ్చితంగా మేము చేరబోయే పార్టీ 10కి 10 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంటామని తెలిపారు.

## యోగా సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది


(మొదటి పేజీ తరువాయి..)

మారే ప్రపంచంలో స్కిల్స్ నిత్యం మారుతుంటాయని, మన మీద మనకు స్వీయ నియంత్రణ ఉండాలన్నారు. మెడిటేషన్, ప్రాణయువు, యోగాతో ఒత్తిడిని జయించవచ్చని కలెక్టర్ అన్నారు. నిత్యం యోగా చేయడం ద్వారా శరీరం ఉల్లాసంగా తయారవుతుందని అన్నారు. యోగాతో అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా వయోవృద్ధులు యోగాసనాల ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ యోగా గురువు చేయిస్తున్న యోగాను కార్యక్రమంలో పాల్గొన్న అందరితోపాటు కలెక్టర్ చేశారు. యోగాలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన సతీష్, చినబాబు లను అభినందించి, మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, డా. కొలికొండ మహేంద్ర కుమార్, పరాశారం ప్రసాద్, ఆయుష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నవ్యకు ఎంపీపీ దొడ్డ ఆశీర్వాదం

తల్లాడ జూన్ 21 (విజయం న్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఉదయం బెజవాడ గోపి-రమణి దంపతుల కుమార్తె చిన్నారి నవ్యకు పట్టు వస్త్రాలంకరణ విష్ణుకు పంచ కట్టు వేడుక వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారు లను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ఉన్నత మైన స్థితిలో నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంకు తల్లాడ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, యువజన నాయకులు నరసింహారావు చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు.



# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మద్ది శ్రీనివాసరెడ్డి నియామకం

- రెండువ సారి ఏకగ్రీవంగా ఎన్నిక
- అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు



(ఖమ్మం-విజయం న్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, పాలేరు నియోజకవర్గ ముద్దుబిడ్డ, ప్రముఖ న్యాయవాది, ఉన్నత విద్యావంతుడు, అంబేద్కర్ వాది, డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డిని మరల నియమిస్తూ, ఆ మేరకు నియామక ఉత్తర్వులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజ్ గిరి ఎంపీ రేవంత్ రెడ్డి జారిచేసారు. మద్ది తన 8వ తరగతి నుంచి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం నాయకుడిగా, 1997లో ఖమ్మం రూరల్ మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ మలిదశ ఉద్యమాలలో పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి., ఎల్ఎల్ఎం (గోల్డ్ మెడలిస్ట్), పీహెచ్డీ పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కృషి చేశారు. తన తాత పటేల్ వీరారెడ్డి నుంచి నేటి వరకు ఆయన కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. పాఠశాల విద్యార్థి దశ నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. 2009 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కీర్తిశేషులు రాంరెడ్డి వెంకటరెడ్డి గారి వెంట ఉండి, ఆయన గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. 2010లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లీగల్ మరియు మానవ హక్కుల విభాగం జిల్లా కన్వీనర్ గా దాదాపు 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఫ్రీ గా కేసులు చేశారు, ఇప్పటికి పార్టీ తరపున కేసులు చేస్తూనే ఉన్నారు. పాలేరు నియోజకవర్గంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చినా, తన వంతుగా లీగల్ గా, ఆర్థికంగా సహకరిస్తున్నారు, నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా, సైనికుడిగా పనిచేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా, 2021లో ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిక్కెట్ కోసం రాష్ట్ర అధిష్టానం, ఢిల్లీ అధిష్టానం మద్ది శ్రీనివాస రెడ్డి పేరును బలంగా పరిశీలించినప్పటికి, కొన్ని సమీకరణాల వల్ల టికెట్ రాకపోయినా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేశారు. ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, యువ నాయకులు రాహుల్ గాంధీ, పిసిసి అధిష్టానం, మద్దిని గుర్తించి ఆనాడు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది. మద్ది మాట్లాడుతూ, తన మీద ఎంతో నమ్మకంతో మరల ఈ బాధ్యతలు అప్పగించిన రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు రేణుకా చౌదరికి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్కకి, టీపీసీసీ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రేకి, జాతీయ అధికార ప్రతినిధి పవన్ ఖేరాకి, కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు 2023 ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంతో పాటు, ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. మద్ది నియామకం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాలల్లో భవనాల పనులన్ని పూర్తి చేయాలి

**విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి**

**ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరతగతిన పూర్తి చేయాలని, అలాగే భవనాల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి అయ్యే విధంగా చొరవ చూపాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో మనఊరు-మనబడి పథకం క్రింద మంజూరైన పాఠశాల భవనాల నిర్మాణ పనుల పై కూసుమంచి, తిరుమలాయపాలేం మండలాల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలను నెల రోజుల్లో తదిత్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.ఆ పాఠశాలకు సంబంధించిన గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ, ప్రధానోపాధ్యాయులు ప్రతి ఒక్కరు భాగస్వాములై మన పాఠశాలలను బాగు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటరామాచారి, తిరుమలాయపాలెం మండలం నుండి 25 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఎస్ఎంసి చైర్మన్లు, కూసుమంచి మండలం నుండి 23 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఎస్ఎంసి చైర్మన్లు అదేవిధంగా రెండు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డి.ఇ లు, ఏ.ఈ లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నగర్‌లో విద్యుత్ లోక్ అదాలత్

**తల్లాడ జూన్ 21 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ జేఏవో భాను, శ్రీనివాసాచారి, ఏడిఈ ఖాదర్ బాబా హాజరై మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీలకు సబ్సిడీ కల్పిస్తుందని, 100 యూనిట్లు లోపు విద్యుత్ సరఫరా వాడుకున్న వారికి సబ్సిడీ వర్తిస్తుందన్నారు. అర్హులైన వినియోగదారులు తమ కుల సర్టిఫికెట్లను విద్యుత్ కార్యాలయంలో అప్పగించాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రాజేష్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సతీష్ సబ్ ఇంజనీర్, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి నరేష్ రెడ్డి

## రేవంత్ రెడ్డిని కలిసిన సొసైటీ చైర్మన్



(కూసుమంచి-విజయంన్యూస్)

బీరోలు సొసైటీ చైర్మన్, సీనియర్ నాయకులు, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు నివాసి రామసహాయం నరేష్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమైంది. మాత పార్టీలోకి వచ్చేందుకు ఆయన సిద్దమైయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నానని చెప్పినట్లుగా సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీలో గతంలో ఎలాంటి తప్పిదాలు జరిగాయి, ఎందుకు పార్టీలో నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చిందే వివరాలను రేవంత్ రెడ్డికి చెప్పినట్లు తెలుస్తోంది. అలాంటి పోరపాట్లు జరగకుండా చూసుకోవాలని రేవంత్‌కు సూచించినట్లుగా సమాచారం. ఈ మేరకు రేవంత్ రెడ్డి స్పందించి కచ్చితంగా అందరం ఐక్యంగా కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పనిచేద్దామని, చిన్నచిన్న తప్పిదాలను సరిజేసేందుకు నేను సిద్దంగా ఉన్నానని హామినిచ్చారు. ప్రస్తుతం రామసహాయం నరేష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి బీరోలు సొసైటీ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పనిచేశారు. తిరుమలాయపాలెం మండలంలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. ఆయన 2014 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయన గతంలో వైఎస్ఆర్ పై అభిమానంతో కాంగ్రెస్ కు రాజీనామా చేసి వైసీపీ పార్టీలోకి వెళ్లగా తెలంగాణ ఉద్యమం క్రమంలో ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఆ తరువాత 2016లో పాలేరు నియోజకవర్గంలోని ఉప ఎన్నికల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓటమి చెందడం, నియోజకవర్గంలో రెండు వర్గాలు పడటంతో నరేష్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావుతో ఉండిపోయారు. కాగా కొద్ది నెలల క్రితం నుంచి తుమ్మల నాగేశ్వరరావును వదిలి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పయనమైయ్యారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉండగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోనే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు.